కర్నూలు । నంద్యాల
వార్త
28 డిసెంబరు 2022 బుధవారం పేజీలు 4

# ప్రజల ప్రయోజనం కోసమే ఉచిత రేషన్

**: మాజీ ఎంపీ టిజి వెంకటేష్**



**కర్నూలు విద్య, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ప్రజల ప్రయోజనం కోసం ఈరోజు వరకు ఉచిత రేషన్ ఇస్తున్నామని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 86 వేల మందితో ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ చేయించడం జరిగిందని బిజెపి నాయకులు తెలిపారు. వైసీపీ నాయకులు అక్రమంగా ఓటర్లను నమోదు చేయించారని ఆరోపించారు. అదికార పార్టీ దొంగ ఓట్లతో అధికారంలోకి రావాలని చుస్తుందని విమరి ్శంచారు. బిజెపి బలపర స్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. గడప గడపకు వెళ్లిన మంత్రి గుమ్మనూరు జయరాంను అడిగితే దాడులు చేస్తారా అని విమర్శించారు. మద్యనిషేదం అని చెప్పి ఇప్పటి వరకు ఎందు నిషేధించలేదని ప్రశ ్నించారు. రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు.

**హైకోర్టు ఏర్పాటు బాధ్యత రాష్ట్రానిదే: టిజి వెంకటేష్:** కర్నూలులో హైకోర్టును ఏర్పాటుచేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని బిజెపి నేత మాజీ ఎంపీ టిజి వెంకటేష్ అన్నారు. హైకోరుట ఏర్పాటుపై బిజెపి క్లారిటి ఉందని రాష్ట్ర ప్రభుత్వం బిల్లు పాస్‌చేసి పంపితే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఇక వైసీపీతో బిజెపికి ఎక్కాడ స్నేహం లేదని స్పష్టం చేశారు. టిడిపి బిజెపి శత్రువు కాదని, రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, మి త్రులు ఉండరని పేర్కొన్నారు.

# పెన్షన్‌దారుల పరేషాన్..!

- రీ వెరిఫికేషన్ పేరుతో మండలంలో వందల సంఖ్యలో పెన్షనర్లకు నోటీసులు..
- బోరుమని విలపిస్తున్న పెన్షన్‌దారులు

**ఆదోని27, ప్రభాతవార్త :**



అందరూ ఉన్నా అనాధలా పెన్షన్‌తో బ్రతుకుతున్న వృద్దులు,అభాగ్యుల జీవితాలు ప్రభుత్వం ద్వారా అధికారులు అందించే పెన్షన్ అనే ఆపన్నహస్తం నేడు రీవెరిఫికేషన్ పేరుతో వివిధ రకాల కారణాలతో కట్ అయ్యే పరిస్థితి వచ్చింది. కొందరికి ఏమీలేకున్నా నీ పేరిట అది ఉంది.. ఇది ఉందని.. నోటీసులు వచ్చాయి. అంగవైకల్యంలో ఉన్న కొందరు పెన్షన్ తీసుకుంటుంటే నువ్వు హండ్రెడ్ పర్సెంట్ ఆరోగ్యంగా ఉన్నావు నీ పెన్షన్‌కు రీ వెరిఫికేషన్ వచ్చిందని అధికారుల ద్వారా వింత కథలు వినవలసిన పరిస్థితి వచ్చిందిప్పుడు. పెన్షన్‌దారులు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యంతోనే ఓ పూట తింటూ మరోపూట పస్తులుంటూ బ్రతుకుతూ వారంతా కష్టపడాలన్నా.. వయసు సహకరించక.. కడుపు నిండక.. పెన్షన్ డబ్బులతోనే తమ జబ్బులు చూపించుకుంటూ ఈరోజా.. రేపా.. అంటూ గజగజవనుకుతూ జీవనం సాగిస్తున్న తాతలు,అవ్వలు కొందరైతే, భర్త అకాల మరణంతో బ్రతుకు జీవుడా అంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ఎందరో వితంతువులు,ఎవరూ లేక ఒంటరిగా మిగిలిన ఒంటరి మహిళలు,ఏపని చేయలేక ప్రభుత్వం అందించే పెన్షన్‌తోనే అంగవైకల్యంతో బ్రతికే వారు మరి కొందరు, గతంలో వాళ్లు ఎంచుకున్న (బసివిని) మార్గం సరైంది కాదు. నాగరికతలో బ్రతకండి మేము ఉన్నాం అంటూ ఇలాంటి ఎందరో సాధకబాదలు చూసి గత ప్రభుత్వాలు అందరికి భరోసా కల్పించి ప్రభుత్వం నుండి పెన్షన్ అనే గొప్ప కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరికి లబ్ధి చేకూరిస్తే.. ఒక్క చాన్స్ ఇచ్చి అన్నను గెలిపిస్తే రూ.3వేలు చేస్తానన్నాడు. ఇదిగో వచ్చే నెల 2023 జనవరిలో రూ.2750లు పెన్షన్ వస్తుందని కళ్లకు కొవ్వొత్తులేసుకుని ఎదురుచూసిన పెన్షన్‌దారుల గుండెల్లో వివిధ రకాల కారణాలతో డమాల్‌మని పిడుగువార్త నోటీసుల రూపంలో పంపారని ఇప్పటివరకు పెన్షన్‌లు పొందుతున్న లబ్దిదారులు నేడు అనర్హులమని తెలిసేసరికి బోరుమని విలపిస్తున్నారు.

• వివరాలు 2లో

## ఇదేనా పారదర్శకత పాలన..?



పాదయాత్రలో అధికారం రానంతవరకు ప్రతి అవ్వకు,తాతకు,చెల్లికి న్యాయం చేస్తాను రూ.3వేలు పెన్షన్ పెంచుకుంటూపోతానని చెప్పి నేడు అధికారం చేపట్టిన రోజు నుంచి వివిధ రకాల కారణాలతో దంచుకుంటు పెన్షన్‌దారుల పెన్షన్లు తొలగించి, వందమంది పెన్షన్ తీసి వెయ్యిమందికి పెంచిన పెన్షన్ ఇస్తే సరిపోతుందా ఈ ప్రభుత్వానికి..?ఇదేనా మీ పారదర్శకత పాలన.. రాబోయేరోజుల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలే మీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు.

**- జనసేన ఇంచార్జ్ మల్లప్ప**

## మాట తప్పి..మడమ తిప్పడమంటే.. ఇదేనా..!



మా తెదేపా ప్రభుత్వంలో ఉన్నప్పుడు కోతలు,కొసరులు ఎటువంటి కారణాలు చూపించకుండా, అటువంటి ప్రస్తావనే లేకుండా ప్రతిఒక్కరికీ రూ.2వేలు చొప్పున పెన్షన్ అందచేసిన ఘనత మాది. ఈ వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రేషన్‌కార్డుదారులను పెన్షన్లు పొందే వారిని వివిధ రకాల కారణాలతో తొలగించడమే సరిపోయింది. మాటతప్పి మడమ తిప్పడమంటే ఇదేనా.

**- మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప**

## జిల్లాలో 8,974 మందికి..
# రూ.14.05 కోట్ల ఆర్థిక లబ్ది

**- నవరత్నాల సంక్షేమ పథకాలకు ఆర్థిక సహాయం : జిల్లా కలెక్టరు**

**నంద్యాల, డిసెంబరు 27, ప్రభాతవార్త:** జిల్లాలో నవరత్నాల సంక్షేమ పథకాల్లో అర్హులై వుండి పొరపాటును ఏ కారణం చేతనౌనా సంక్షేమ పథకాల లబ్ది అందుకోకపోయినా వారికి జిల్లాలో ఇప్పటికి 8,974మంది అర్హులైనవారికి రూ.14. 05 కోట్లు సంబంధిత లబ్దిదారుల ఖాతాల్లో జమచేసినట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి అర్హత గల వారికి నవరత్నాల సంక్షేమ పథకాల లబ్దిదారులకు రూ.590.90 కోట్లను కంప్యూటర్ బటన్‌నొక్కె కార్యక్రమాన్ని తిలకించారు. కార్యక్రమంను కలెక్టరుతో పాటు ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, జడ్పీ సిఇఒ సుబ్బారెడ్డి, డిఇఒ అనురాధ, డిఆర్‌డిఎ పిడి శ్రీదర్‌రెడ్డి, సాంఘీక సంక్షేమశాఖ డిడి చింతామణి తదితరులు వీక్షించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అమ్మఒడి పథకంకింద 1255 మందికి రూ.1.63 లక్షలు, వైయస్‌ఆర్‌కాపు నేస్తం కింద 314 మందికి రూ.47.10 లక్షలు, వైయస్‌ఆర్ నేతన్న నేస్తం కింద 26 మందికి రూ.6.24 లక్షలు, వైయస్‌ఆర్ వాహన మిత్ర కింద 247 మందికి రూ.24.70 లక్షలు, వైయస్‌ఆర్ చేయూత కింద 1047 మందికి రూ.1.96 లక్షలు, ఈబిసి నేస్తం కింద 26 మందికి రూ.3.90 లక్షలు, జగనన్న చేదోడు పథకం కింద 13 మందికి రూ.1.30 లక్షలు,వైయస్ మత్స్యకార భరోసా కింద ముగ్గురికి రూ.30 వేలు, జగనన్న వసతి దీవెన కింద 787 మందికి రూ.69.45 లక్షలు, జగనన్న విద్యాదీవెన కింద 5256 మందికి రూ.8.93 లక్షలు మొత్తం 8974 మందికి రూ.14.05 కోట్ల ఆర్థికసాయం కల్పించామని తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.



## టిటిడి ఈవో ధర్మారెడ్డికి..
# విజయమ్మ పరామర్శ

**: వైఎస్‌ఆర్‌తో అనుభంధంపై..!!**



**జూపాడుబంగ్లా, డిసెంబర్ 27. ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాణాధికారి ధర్మారెడ్డి కటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు.ఇటీవల చంద్రమౌళిరెడ్డి గుండె పోటుతో మ ృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మ ృతి పట్ల ఆమె తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. వెఎస్ విజయమ్మ ధర్మారెడ్డి సతీమణితోపాటుగా వారి కుమార్తెను పరామర్శించారు. ధర్మారెడ్డికి తనకు వైఎస్‌ఆర్‌తో ఉన్న అనుభందాన్ని స్వయంగా చెపుకొచ్చారు. మాజీ రాజ్య సభ్యుడు కెవిపి రామచంద్రరావు, నెల్లూరు ఎంఎల్సీ వంకట నారాయణరెడ్డి, టిడిపి నాయకులు గాలి చిన్న బాబు, కాల్వబుగ్గ సాయిబాబా మందిరం గురూజీ శ్రీశిసాయి గురూజీ, నందికొట్కూరు మున్సిపల్ చైర్మెన్ సుధాకరరెడ్డిలు ధర్మారెడ్డిని పరామర్శిం చారు. నంద్యాల జిల్లా ఎస్పి రఘువీరారెడ్డి చంద్రమౌళిరెడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన ధర్మారెడ్డిని ఓదార్చారు.అదే విధంగా కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ రామ సుందర్‌రెడ్డి, ఆయన సతీమణి ధర్మారెడ్డిని,కుటుంబ సభ్యులను పరామర్శించారు. జూపాడు బంగ్లా జెడ్పీటిసీ్స పోచా జగదీశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు క ృష్ణారెడ్డి,వైకాపా నాయకులు పోచా హేమశేఖరరెడ్డి, తర్తూరు సర్పంచ్ నాగిరెడ్డి, ధర్మారెడ్డి తమ్ముడు నాగేశ్వరరెడ్డిలు ఉన్నారు.



## సాంబారులో బల్లి...
# మూడువారాలైన చర్యలు శూన్యం

**- ఫుడ్‌సేఫ్టి అధికారులకు ఈహోటల్‌పై అంత ప్రేమ ఎందుకో**




**నంద్యాల, డిసెంబరు 27, ప్రభాతవార్త:** నందా ్యల నడిబొడ్డున ఉన్న టూరిస్టు హోటల్‌లో ఈనెల 8వ తేదిన కస్టమర్ ప్లేట్‌లో ఇడ్లిసాంబారులో బల్లి వచ్చిన సంఘటన జరిగి మూడు వారాలు అవుతున్నా ఫుడ్‌సేఫ్టి అధికారులు చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారని యువజన ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు రాజు నాయుడు, ఓబులేసు, రామచంద్రుడు, ధనుంజయుడు, శివకృష్ణయాదవ్, పూల వెంకట్, రవీంధ్రనాయక్, హనుమంతు, ఎర్రిస్వామి, స్టిఫెన్‌లు పేర్కొన్నారు. మంగళవారం హోటల్ ఎదురుగా ధర్నా, నిరసన వ్యక్తం చేశారు. టూరిస్టు హోటల్ యాజమాన్య నిర్లక్ష్యం అనిపిస్తోందన్నారు. మా హోటల్ మా ఇష్టం అంటూ వీర్రవీగి సమాధానం ఇస్తున్న వైఖరికి నిరసనగా కల్తీ ఆహారం నశించాలి, హోటల్‌లను సీజ్ చేయాలి అంటూ నినాదాలకు ధర్నాలు చేపట్టి హోటల్ ఎదుట దిష్టిబొమ్మను దహనం చేశారు. అధిక రేట్లకు ఆహార పదార్థాలను అమ్ముతూ, ఆర్థిక దోపిడి చేస్తు ప్రజల సంక్షేమాని ్న గాలికి వదిలేసిన టూరిస్టుహోటల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫుడ్‌సేఫ్టి అధికారులు లైసెన్స్‌గుర్తింపును రద్దుచేసి హోటల్‌ను సీజ్‌చేయాలని లేనిపక్షంలో హోటల్ ఎదుట అందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# దేశంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి

- గ్రామాల అభివృద్ధే జగనన్న ధ్యేయం
- కారుమంచికి రూ.7కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు
- మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆస్పరి,డిసెంబరు 27,ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి చేస్తూ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో సర్పంచ్ లక్ష్మీ ఆద్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వైసిపి నాయకులు మంత్రికి మేళతాళాలు, తప్పెట్లతో బాణసంచా పేలుస్తూ పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే ఫుట్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికలను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో గ్రామానికి రూ.7 కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ పథకాల అమలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సిసిరోడ్లు,తాగునీరు,డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు మంత్రి గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి సచివాలయానికి రూ.20లక్షల నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యమన్నారు. జలజీవన్ స్రవంతి కింద రూ.50లక్షల టెండర్ అవ్వగానే ప్రతి ఇంటికి కొళాయిలు వేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు నారాయణస్వామి,వైస్ ఎంపిపి చంద్రకళ, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,మాజీ మండల కన్వినర్ రామాంజనేయులు, జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,వైకాపా కన్వినర్ పెద్దయ్య,సొసైటీ సిఈఓ అశోక్,కోకన్వినర్ పురుషోత్తమ్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి సభ్యులు రామ్‌భీమ్ నాయుడు,తిమ్మప్ప,ప్రకాష్,కౌలుట్లయ్య ,అంజినయ్య, రాజన్నగౌడ్, నాయుడు ,ఎంపిటిసి రాధాకృష్ణ,బసవరాజు,బిటెక్ వీరభద్రి, ఉసేని,శరనప్ప, గఫూర్, శ్రీరాములు,పెద్దిరెడ్డి,లక్ష్మన్న,శివ,సచివాలయ ం సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అసమర్థ పాలనపై.. ప్రజలకు విరక్తి కలిగింది

**- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**

**ఆదోని,డిసెంబరు 27,ప్రభాతవార్త :** వైసిపి అసమర్థ పాలనపై ప్రజలకు విరక్తి కలిగిందనా తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కొంకా మీనాక్షినాయుడు అన్నారు. మంగళవారం పట్టణంలోని 36వ వార్డు,మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. మీనాక్షినాయుడు క్లస్టర్ సభ్యులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను జగన్ గౌరవించకుండ నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. వైసిపి సర్కార్ ఆగడాలు ఒకవైపు ప్రజలకు వివరిస్తూనే మరోవైపు ప్రజలను చైతన్య పరచడమే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జనం కష్టాలు వారి నోటి నుంచి వినడమే గాక వారికి భరోసా కల్పించేలా కార్యక్రమం రూపొందించబడిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం,మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని, ధరల పెరుగుదల,మద్యం మత్తు పదార్థాల వాడకం, అన్నదాతల సమస్యలపై వివరాలు సేకరించడం జరిగిందన్నారు. పేద,మద్యతరగతి వర్గాల ప్రజలు ఉపాధి లేక అవస్థలు పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ఎవరికీ రక్షణ లేదని మండిపడ్డారు. 2024ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైసిపికి ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అంతకుముందు తెదేపా నాయకులు, కార్యకర్తలు మీనాక్షినాయుడుకు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివప్ప,అరెకల్ రామకృష్ణ, బుద్దారెడ్డి, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప,జయరాం,వెంకటేష్,హనుమంతు, లింగన్న, నరసప్ప,వెంకటేష్,ఉరుకుందు,రామలింగ,మల్లికార్జున, ఈరన్న, మహమ్మద్,రవి కృష్ణ,రవి,పొట్టుబండి వీరేష్, నాగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పారిశ్రామిక భూములుగా మారిస్తే.. సహించేది లేదు

**- రైతులకు అండగా ఉంటా భూమా**

**నంద్యాల విద్య, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రైతులు పంటలు పండిచుకుని జీవనాధారంతో ఉన్న వారికి ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని వ్యవసాయ భూములను పారిశ్రామిక భూములగా మారిస్తే సహించేది లేదని నంద్యాల మాజీ ఎమె ్మల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చాబోలు గ్రామంలో వ్యవసాయ భూములను పారిశ్రామిక భూములుగా మారుస్తు లోలోపల ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేయడం హేయమైన చర్య అన్నారు. రైతుల అందోళనకు భూమా పూర్తి మద్దతు పలికారు. సన్నా,చిన్నకారు రైతులు భూములమీదనే అధారపడి బ్రతుకు వెల్లదీస్తున్నారని వారికి తెలియకుండా ఈప్రాంతాని ్న పారిశ్రామిక వాడగా ఎలా మార్పుచేస్తారని ప్రశ్నించారు. రైతుల నోట్లో మట్టికొట్టె విధానాన్ని మేం వ్యతిరేకిస్తున్నామన్నారు. మూడు పంటలు పండే భూమిని పారిశ్రామిక వాడగా మారిస్తే రైతులు ఎలా బ్రతుకుతారంటూ అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు తాము తీసుకన్న నిర్ణయాన్ని వెన్నక్కు తీసుకోవాలని లేనిచో టిడిపి పార్టీ తరుపు అందోళన చేస్తామన్నారు. రైతులక మద్ ్దతుగా ఈకార్య క్రమాన్ని ఎంతదూరమైన తీసుకెళ్తామని కలెక్టరుతో పాటు గవర్నరుకు కూడ ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను విస్మరించిన సిఎం : బివి



**ఎమ్మిగనూరు,డిసెంబర్27 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను విస్మరించిన వైసిపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఎమ్మిగనూరు పట్టణంలోని 14వ వార్డు నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బివి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి ఎన్నికల ముందు నేను ఉన్నాను, నేను విన్నాను, నేను చూశాను అని చెప్పి కనబడిన ప్రతి అవ్వా, తాతలకు తల నిమురుతూ ముద్దు మీద ముద్దు పెట్టి జగన్మోహన్ రెడ్డి అను నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, ప్రతి ఇంట్లో ఎంత మంది వృద్దులు ఉంటే అంతమందికి ఫించన్లు రూ.3వేలు ఇస్తామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి కేవలం రూ.250 పెంచుతూ ఇంటికి ఒకే ఫించన్ అని కొత్త పథకాన్ని తెచ్చి అవ్వాతాతలను మోసం చేశాడన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో జనవరి నెల కానుక అని చెప్పి 250 రూపాయలు పెంచుతున్నట్లు చెప్పి పట్టణంలో సుమారు 997 మంది లబ్దిదారులకు ఫించన్ కట్ చేసి వారికి కడుపు కోత మిగిల్చిన ఘనత ఈ తుగ్లక్ వైసిపి ప్రభుత్వానికే దక్కిందని మండి పడ్డారు. ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాల్లో కొన్ని వేల ఫించన్లు తొలగించారని మండిపడ్డారు రాష్ట్రంలో తొలగించిన ఫించన్లను వెంటనే లబ్దిదారులకు అందివ్వాలని వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో మాజీ ఎంపి బుట్టా రేణుక



**మంత్రాలయం,డిసెంబర్ 27,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మాజీ ఎంపి బుట్టా రేణుక,నీలకంఠ దంపతులు మంగళవారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచా లమ్మను దర్శించుకొని మంగళహారతులి చ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్ర స్వామి మొమెంటో, పట్టువస్త్రాలు, పరిమళ ప్రసాదం,ఫల, పుష్ప, మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు .వీరివెంట శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి,బిందుస్వామి తదితరులు ఉన్నారు.

# పెన్షన్‌దారుల పరేషాన్..!

**ఆదోని,డిసెంబరు 27,ప్రభాతవార్త :** వివరాల్లోకి వెళితే ఆదోని మున్సిపాలిటీ పరిధిలో 375,గ్రామీణంలో 213చొప్పున మొత్తం మండలం లో 588పెన్షన్లు వివిధ రకాల కారణాలతో రీ వెరిఫికేషన్‌కి వచ్చాయి. ఇప్పటివరకు లబ్ధిదారు లుగా ఉన్నవారికి అధికారులు నోటీసులు అందచేసి మీరు అనర్హుల జాబితాకి చెందిన వారు ఇకపై పెన్షన్ రాదు..?పెన్షన్ రావాలంటే షరతులతో కూడిన శ్వేతపత్రాన్ని అందచేసి మీ ఇంట్లో వాళ్లకు కార్ ఉండకూడదు..ఇల్లు వెయ్యి అడుగులపైన ఉండకూడదు.. 300యూనిట్లపైన కరెంటు వాడ కూడదు.. ఇన్ని ఎకరాలపైన భూమి ఉండ కూడదు..ఆదాయపన్ను అసలే ఉండకూడదని ఇలాంటి వాటికి సంబంధించిన కాగితాలు మీ దగ్గర ఉంటే ఈ నెల 29వ తేదీలోగా సచివాలయాల్లో సమర్పిస్తే పెన్షన్‌కు అర్హులు లేకపోతే అనర్హులుగా మీరు గుర్తించబడతారని పై నియమనిబంధనలు ఉండాల్సిందేనని వాలంటరీలు నేరుగా పెన్షన్‌దారు లకు చెప్పేసరికి పెన్షన్‌దారులు ఉన్న ఆ బిక్కుబిక్కు మనే గుండె అరచేతిలో పెట్టుకుని రోదనలతో అటు సచివాలయాలు,ఇటు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పెన్షన్‌దారులు చెప్పులరిగేలా తిరుగుతూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినా అధికారులు మేమేమీ చేయలేము మీకు సంబంధించిన జాబితా లో అధికారికంగా లేదు అని మీరు నిరూపించు కుంటే మేమేమైనా చేయగలమని చెప్పేసరికి తాము ఎన్నుకున్న గ్రామ సర్పంచ్‌లు,వార్డు కౌన్సిలర్లు, నాయకుల గడపల దగ్గర గత నాలుగురోజులుగా పడిగాపులు గాస్తున్నారు. అన్నా మీకే ఓటు వేస్తిమి కదా మాపై ఎందుకు ఈవేటని ఓ చెల్లి ఆవేదన చెందితే..బాబు ఫ్యాన్ గాలి మంచిదని అన్నావ్ కదయ్యా నిన్నే నమ్ముకుంటే నట్టేట ముంచితిరి కదయ్యా..అంటూ ఓ తల్లి తల్లడిల్లిపోతూ కన్నీరు మున్నీరవుతుంది. నాయకులు కనీస కరుణ చూపక..మీ దగ్గర ప్రభుత్వ మార్గదర్శకానికి సంబంధించి సరైన పత్రాలు లేవు..ఇన్నిరోజులు మీకు పెన్షన్ వచ్చిందే ఎక్కువ.. సంతోషించండని పెన్షన్‌దారుల నుండి జారుకునే వారు కొంద రుంటే..మరికొందరు నాయకులు సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలపై ఈ అపనింద తోసి తప్పించుకుంటున్నారు. పెన్షన్‌దారులు మాత్రం మాగోడు వినేవారేలేరా..?మాకు లబ్ధి అందించే వారేలేరా..? మాకు ఇకపై పెన్షన్ రాదా..?అంటూ ప్రభుత్వ తీరుపై మండిపడుతూ ఒకటోతారీఖున పెన్షన్ డబ్బులు అందకపోతే ఊరుకునేదిలేదని ఆరోజు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నానాయాగి చేసి తీరుతామని హెచ్చరిస్తున్నారు. పెన్షన్‌దారులపై వివిధరకాల కారణాలు చూపి తొలగించడం సరైంది కాదని వైసిపి ప్రభుత్వం విఫలమైంది. ఇదేనా మీరు చెప్పే మాట తప్పం.. మడమ తిప్పమనే పారద ర్శక పాలన అంటూ ప్రతిపక్షాలు,ప్రజా సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు.

పెన్షన్‌దారులపై రీ వెరిఫికేషన్ గురించి మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డిని వివరణ కోరగా పెన్షన్లు పొందేవారిలో అనర్హుల జాబితాలో చూపిస్తున్న వారికి ఈ నెల 21న నోటీసులు అందించిన విషయం వాస్తవమే. ఈ నెల 29వ తేదీలోగా అనర్హులుగా పేరొ ్కనబడిన వారు వారికి చూపించబడిన కారణాలు ఆయా శాఖల్లో సరిచేయించుకుని మేము అర్హులమేనని మాకు అందిస్తే మేము రీవెరిఫికేషన్ చేసి నివేదికను పైస్థాయి అధికారులకు పంపిస్తామన్నారు.

**నాకు షుగర్ ఉంది ఇప్పుడు నా మందులకు డబ్బులు ఎవరిస్తారు : భాదితుడు అబ్దుల్ రజాక్**

పట్టణంలో 29వ వార్డులో నివసిస్తున్న అబ్దుల్ రజాక్ గత ఎన్నోఏళ్లుగా ప్రభుత్వం ద్వారా పెన్షన్ పొందుతున్నాను. వచ్చే నెల నుంచి రూ.2750పెన్షన్ వస్తుందనే ఆశతో కళ్లలో కొవ్వొత్తులేసుకుని ఎదురుచూస్తుంటే 300యూనిట్లపైన కరెంటు వస్తుందని చెప్పి ఈ రోజు నాకు నోటీసులు అందచేశారు. ఉదయం నుంచి కాళ్లు ఓ చోట నిలబడడం లేదు. అందరి దగ్గరకు చెప్పులరిగేలా తిరుగుతున్నాను. తిరిగి తిరిగి గుండె నొప్పివస్తుంది. నాకు షుగర్ కూడా ఉంది వచ్చే పెన్షన్ డబ్బులతో నాకున్న జబ్బులు చూపించుకునేవాడిని ఇప్పుడు నాకు పెన్షన్ రాదని తెలిసేసరికి ఊపిరి ఆడడం లేదు. ముఖ్యమంత్రి మాలాంటి వారిపై దయచూసి మాకు పెన్షన్ వచ్చేలా చేయాలని ప్రభుత్వ కార్యాలయం ముందు కన్నీరు మున్నీరయ్యాడు.



## ప్రభుత్వ అసుపత్రి అసౌకర్యాలపై కలెక్టరు అలసత్వం తగదు

– ప్రభుత్వ వైద ్యశాల అభివృద్ధికి ఉద్యమిస్తాం




**కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 27, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాల అంశంపై సంబంధిత వైద్య అధికారులపై చర్యలు తీసుకోవడంలో జిల్లా కలెక్టరు పూర్తిగా అలసత్వం వహిస్తున్నారని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కన్వీనర్ రమేష్, ప్రగతిశీలా ప్రజాస్వామ ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి మహేంద్రబాబులు అరోపించారు. మంగళవారం నగరంలో గోకర్ భవన్ నందు విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు రాయలసీమ జిల్లాల, పక్క రాష్ట్రాల ప్రజలు రక రకాల అనారోగ్య సమస్యలతో అర్థరాత్రి సమయాల్లో వస్తే ల్యాబ్‌లు పనిచేయని పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం రోగులు అసుపత్రికి వస్తే రోగులకు తక్షణం కల్పించాల్సిన మంచం కూడ లేని దుస్థితి నెలకొందన్నారు. వైద్యం చేసే వార్డులలో రోగి ఉండాలంటే అర ్తనాధాలతో ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా కలెక్టరు స్పందించి వారంలో ఒకసారి ప్రభుత్వాసుపత్రి వైపు చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వ వైద్యశాల సౌకర్యాలకై దశలవారిగా ఉద్యమాలు నిర్వహిసా ్తమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు, పివైఎల్ నాయకులు రాము, దినేష్, నాయక్, దివాకర్, లాజరస్, అసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పునరావాసం కల్పించండి సారూ...

– జిల్లా కలెక్టర్ ఎదుట గని సోలార్ బాధితా రైతుల నిరసన




**గడివేముల, డిశంబర్27, ప్రభాతవార్త ;** గని మెగా సోలార్ పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయి ఆరు సంవత్సరాలు గడుస్తునా ్న ఇంతవరకు పునరావాసం కల్పించలేదని మంగళవారంనాడు సోలార్ బాధితా రైతులు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. గడివేముల మండలంలోని గని గ్రామంలో 2014వ సంవత్సరంలో మెగా సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పడిందని, ఈ ప్రాజెక్టులో 390 మంది రైతులు భూములు కోల్పోవడం జరిగిందని, వీరికి నష్టపరిహారం ఇచ్చారు కానీ 13-07-2018వ తేదీన 62 మంది బాధితా రైతులకు మాత్రమే పునరావాసం కల్పించారని, మిగిలిన వారికి ఆరు సంవత్సరాలు గడుస్తున్నా పునరావాసం కల్పించలేదని, తక్షణమే పునరావాసం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్‌కు మన్‌జీర్‌జిలానీ సామూన్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ సీహెచ్‌ఓ ద్వారా ఆర్డీఓ శ్రీనివాసులకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించగా వచ్చే నెల 15వ తేదీలోపు సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు బాధితా రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని సోలార్ బాధితా రైతులు జయరాముడు, వెంకటరమణ, శ్రీనివాసులు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'మొబైల్ ఆధార్ కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి'

**నందిపాడు(కొలిమిగుండ్ల), డిసెంబరు 27, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటుచేసిన మొబైల్ ఆధార్ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ సుబ్బరాజు పెర్కొన్నారు. మంగళవారం మండలంలోని నందిపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన మొబైల్ ఆధార్ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గుర్విరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మరోవైపు గ్రామంలో జరుగుతున్న ప్రభుత్వ భవన నిర్మాణ పనులను ఎంపిడిఓ పరిశీలించారు.

**పింఛన్ తొలగింపు నోటీసులపై సమీక్ష:** మండలంలోని వివిధ గ్రామాల గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లతో కొంత మంది పింఛన్ లబ్ధిదారులకు ఇచ్చిన నోటీసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అర్హత వున్న వారికి ఎట్టి పరిస్థితిలో పింఛన్ తొలగింపు జరగరాదని పెర్కొన్నారు. అర్హత వున్న లబ్ధిదారులు అందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంపిడిఓ సుబ్బరాజు పెర్కొన్నారు.



## ఆయాల బకాయి వేతనాలు చెల్లించాలి

**బనగానపల్లె,డిసెంబర్27,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మరియు ఆయాలు, స్వీపర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శివబాల కృష్ణలు తెలిపారు. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని ఏఐటీయుసీ కార్యాలయంలో సంఘం అధ్యక్షులు కుళాయిస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.6వేలు ఆయాలకు వేతనంగా చెల్లిస్తుందని ఇది ఎంతమాత్రం వారికి గిట్టుబాటు కాదని ఆయన తెలిపారు.పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో పోలిస్తే వారికి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నట్లు అర్థమవుతుందన్నారు.వారికి మూడు మాసాల నుండి వేతనాలు చెల్లింపు జరగడంలేదని ఇది చాలా అన్యాయమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయాల పెండింగ్ వేతనాలను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే జీవో 108ప్రకారం రూ.11,500ల వేతనం చెల్లించాలని వీరికి అమ్మఒడి నుండి కాకుండా ప్రత్యేకంగా సీఎఫ్ఎంఎస్ అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని,వీరికి గుర్తింపు కార్డు ఇవ్వాలని,పనిభద్రత కల్పించాలని,రాజకీయ వేధింపులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు,మహిళా సమాఖ్య నాయకురాలు రామసుబ్బమ్మ,గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కాలింగిరి రాముడు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**పాములపాడు,డిసెంబరు27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాములపాడులోని ఏపి మోడల్‌స్కూల్లో పూలే అంబేద్కర్ గ్రంధాలయం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన పోటీలు జరిగాయి. పూలే అంబేద్కర్ గ్రంధాలయం నిర్వాహకులు మాట్లాడుతూ 8,9,10 చదువుతున్న విద్యార్థులకు అంబేద్కర్ బౌద్ధం అనే అంశంపై వ్యారచనపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గెలుపొందిన విజేతలకు రాయలసీమ మహాసభల కన్వీనర్ డా॥ నాగన్న చేతుల మీదుగా బహుమతులు ప్రధానం జరుగుతుందని తెలిపారు.

## 29న వాహనాల వేలాలు

**బనగానపల్లె,డిసెంబర్27,ప్రభాతవార్త:** బనగానపల్లె ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలను ఈనెల 29వ తేదిన వేలాలు నిర్వహించనున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుభాషిణి మంగళవారం తెలిపారు.నాటుసారా రవాణి చేస్తూ పట్టుబడిన ద్విచక్రవాహనాలు, స్కార్పియో,మారుతి800,ఒక ఆటోను కూడా వేలం వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఔత్సాహికులైన వారు ఈనెల 28వ తేదిన రూ.3వేలు రుసుము చెల్లించి టోకెన్ పొందాల్సి ఉంటుందని టోకెన్ పొందిన వారినే వేలాల్లో పాల్గొనేందుకు అనుమతిస్తామని ఆమె తెలిపారు.ఔత్సాహికులైన వారు ఈ వేలంలో పాల్గొనాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుభాషిణి తెలిపారు.



## ఉపాధి కూలీలకు రోజు వారి కూలీని పెంచాలి



**ఆస్పరి,డిసెంబరు 27,ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు రోజు వారి కూలీని పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాస) జిల్లా ఉపాధ్యక్షులు వీరశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సుందరయ్య భవనంలో ఏపి వ్యకాస 5వ మండల మహాసభను నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జనవరి 6,7న కోడుమూరులో నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభలకు ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులుగా చాపల మహానంది,బాలకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 6మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు,నాయకులు బండి రామాంజనేయులు,సల్మాన్,శీనప్ప,రాము,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**గడివేముల,డిశంబర్27, ప్రభాతవార్త ;** మండల వైసీపీ నాయకులు కల్లూరు లోని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి నివాసంలో మంగళవారం నాడు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేత కేకును కట్ చేయించి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి బొకేలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి గడివేముల మండల నాయకులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు ఆర్.బి. చంద్రశేఖర్‌రెడ్డి, యల్లారెడ్డి, శివరామిరెడ్డి, చంద్రశేర్‌రెడ్డి, శిరుప శ్రీనివాసరెడ్డి, భూపాల్‌రెడ్డి, బడపల్లి రమేష్, మేఘనాథ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, గని ప్రతాపరెడ్డి, కృష్ణరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కాలునాయక్ రవి తదితరులు పాల్గొన్నారు.



## వానాలలో రాష్ట్రస్థాయి పొటేళ్లపందెం పోటీలు

**పాములపాడురూరల్,డిసెంబరు27,ప్రభాతవార్త :** క్రిస్మస్ పర్వదిన వేడుకలు పరస్కరించుకొని జనవరి2,2023న రాష్ట్రస్థాయి పొట్టేళ్లపందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్‌సియం చర్చిసంఘ పెద్దలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.వారు మాట్లాడుతూ పోటీలలో ప్రధమ బహుమతిగా 30 తులాల వెండి,రెండవ బహుమతిగా 20 తులాల వెండి,మూడవబహుమతిగా 10 తులాల వెండి బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు.వివరాలకు 8978036038 అనే ఫోన్‌నెంబరును సంప్రదించాలన్నారు.

## నిరుపేద వృద్దులకు, వితంతువులకు వస్త్రదానం

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** నిరుపేద వృద్దులకు, వితంతువులకు క్రిస్మస్ సందర ్భంగా నంద్యాల పట్టణం 33వ వార్డు జ్ఞానాపురం నందు ప్రసాద్ నిరుపేద, వితంతులకు నూతన వస్త్రాలను అందజేశారు. దాదాపు వంద మందికి వస్త్రదానం చేసినట్లు తెలిపారు. నడువలేని పరిస్థితుల్లో వున్న వృద్దులకు వారి ఇంటివద్దకే వెళ్లి ప్రసాద్, మిత్రబృందంతో కలిసి నూతన వస్త్రాలను అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తు తన సంతోషాన్ని పంచుకున్నారు. క్రీస్తు తెలిపిన మంచి మార్గం అనుసరించాలి అనే మంచి మనసుతో పేదలకు తనవంతుగా సాయం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వరప్రసాద్, పద్మ, వినయ్, సునీల్, మనోహార్, నవీన్, కిరణ్, సల్మోన్, చింటు, విజయరాజ్, శని, చందు, రాకేష్, వినోద్, వినయ్, శ్రీకాంత్, నాగేంద్ర తదితరురులు పాల్గొన్నారు.



## టిడిపి ఎమ్మెల్సీఅభ్యర్థిని గెలిపించండి

**బండిఆత్మకూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త:** టిడిపి పట ్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని ఆయన కూమారుడు సాయి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలం జడ్పీ స్కూల్, జూనియర్ కళాశాల, కస్తూర్బా కళాశాల, గ్రామ సచివాలయాలు, మోడల్‌స్కూల్‌ను సందర్శించి అక్కడున్న పట్టభద్రులకు కరపత్రాలు అందజేసి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా మాట్లాడుతూ టిడిపి మద్దతుదారులు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పట్టుదలతో సైనికుల్లాపనిచేసి టిడిపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## నేడు ట్యాబ్‌లు పంపిణీ

**పత్తికొండ,డిసెంబరు 27,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు బైజుస్ ట్యాబ్‌లను అందచేస్తున్నట్లు మండల విద్యాధికారి రంగస్వామి మంగళవారం విలేకర్లకు తెలిపారు. కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,జడ్పిటిసి కిట్టు,వైకాపా మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,ఎంపిపి లక్ష్మీదేవి మరియు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందచేస్తున్నట్లు తెలిపారు. కావున పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## గ్రామ అభివృద్దే తమ ధ్యేయం

**హొళగుంద,డిసెంబరు 27,ప్రభాతవార్త :** గ్రామ అభివృద్దే తమ ధ్యేయమని ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో గ్రామ అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కురువ చాముండేశ్వరి మాట్లాడుతూ మన గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామంలో ఉన్న చిన్న సమస్య నుండి పెద్దసమస్య పరిష్కారమయ్యే వరకు ప్రతిఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. అన్ని శాఖల అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న సమస్యలు,రైతులకు కావాల్సిన చెక్‌డ్యాంలు తదితర సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఏవైన సమస్యలు ఉంటే గ్రామస్తులకు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. గర్భవతులు,బాలింతలు అంగన్‌వాడి కేంద్రం నుండి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అలాగే గ్రామంలో తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మహమ్మద్ షఫీ,యువనేత ఎస్‌కె గిరి, వార్డు సభ్యులు ఈరన్న,సచివాలయ సిబ్బంది,అంగన్‌వాడి సిబ్బంది,టీచర్లు,ఆశాలు పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల వేలంపాట

**పత్తికొండ,డిసెంబరు 27,ప్రభాతవార్త :** కర్నూలు సెబ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్(ఏఎస్‌పి) కృష్ణకాంత్ పటేల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11గంటలకు నంద్యాల సెబ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో పత్తికొండ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణం నందు వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలంపాట నిర్వహించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ జి ప్రశాంత విజయ్‌కుమార్ తెలిపారు. వేలంపాటలో 54వాహనాలు బహిరంగ వేలంలో అమ్ముడయ్యాయని ఇందుకు రూ.7,77,620ల ఆదాయం వచ్చిందని ఈ నగదును ప్రభుత్వ ఖజానాకు జమచేయడం జరుగుతుందన్నారు.

## విద్యతోనే విద్యార్థులకు ఉజ్వభవిష్యత్




**వెలుగోడు,డిసెంబరు27,ప్రభాతవార్త :** గుణాత్మక విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఎంపిపి లాలం రమేష్,సర్పంచ్ వేల్పుల జయపాల్ అన్నారు.వెలుగోడు పట్టణంలోని జిల్లాపరిషత్తుఉన్నతపాఠశాలలోని విద్యార్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ సొసైటి వారు అందచేసిన మెటిరియల్‌ను పదవతరగతి విద్యను అభ్యసిస్తున్న మైనార్టీ విద్యార్థులకు ఎంపిపి,సర్పంచ్ మంగళవారం అందచేశారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యంశాలను శ్రద్ధగా విని పది పరీక్షల్లో మంచి సంపాధించిలని విద్యార్థులకు వారు సూచించారు.విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ సొసైటి వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో రహిమాన్,ఇలియాస్‌ఖాన్,తెలుగు రమణ,నసిరుద్ధిన్, శంకర్‌నాయక్,టి భాష,ఉపాధ్యాయులు రఫీక్‌అహ్మద్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహారంలో పోషకాహారాలు తీసుకుంటే రోగనిరోధకశక్తి పెరుగుతుంది

– పదోన్నతి పొందిన సూపర్‌వైజర్ రాధను సన్మానించిన అంగన్‌వాడీటీచర్లు,సిబ్బంది..



**వెల్దుర్తి,డిసెంబర్27,ప్రభాతవార్త :** ఆహారంలో పోషకాహారాలు తీసుకుంటే రోగనిరోధకశక్తి పెరుగుతుందని వెల్దుర్తి మండల సెక్టార్ సూపర్‌వైజర్ శోభారాణి సూచించారు.స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో మంగళవారం మండలంలోని అంగన్‌వాడీటీచర్లు, సిబ్బందితో సూపర్‌వైజర్ సమావేశం నిర్వహించారవు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు,బాలింతలు ప్రతిరోజు భోజనాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు.ఇక్కడ గుడ్లు,పాలు,ఆకుకూరలు, కూరగాయలతో కూడిన భోజనాన్ని,క్యాల్షియం టాబ్లెట్లు వేసుకొని వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాలకు హాజరవ్వాలని ఆమె సిబ్బందికి సూచించారు.నెలవారి రిపోర్టులు ఆమె పరిశీలించారు.

**–పదోన్నతి పొందిన సూపర్‌వైజర్‌కు సన్మానం...**

మండలంలోని మదార్‌పురం గ్రామంలో దాదాపు 25 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేసు ్తన్న బి.రాధ గ్రేడ్-2 సూపర్‌వైజర్‌గా పదోన్నతి పొంది ఎమ్మిగనూరుకు బదిలీ అయ్యారు.ఆమెను వెల్దుర్తి మండల సూపర్‌వైజర్ శోభారాణి అధ్యక్షతన మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు,సిబ్బందితో కలిసి శాలువ,పూలమాలలతో సన్మానించారు.అనంతరం అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో పాటు విధులు నిర్వహించిన రాధ పదోన్నతి పొందడం సంతోషకరంగా ఉందన్నారు.ఇంకా ఉన్నతస్థాయికి చేరుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏపి అంగన్‌వాడీవర్కర్ల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి లలిత,అంగన్‌వాడీటీచర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలు

## - పార్టీకి పట్టుకొమ్మలు కార్యకర్తలు
## - కార్యకర్తలను విస్మరిస్తే ఆ పార్టీ మనుగడ అసాధ్యం

**బనగానపల్లె, డిసెంబర్27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం జీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో బనగానపల్లె మండల వైసీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ అబ్జర్వర్ అబ్జల్ ఖాన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వలంటరీ వ్యవస్థ ద్వారా తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. అలాంటి నాయకుడికి మనం మళ్లీ గెలిపించుకుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అలాగే నాన్నగారు కాటసాని రామిరెడ్డిని 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొంత మంది రాజకీయాలు సంపాదన కొరకు చేస్తే తన తండ్రి ఆస్తులు అమ్ముకుని కార్యకర్తల కోసం రాజకీయాలు చేయడం జరుగుతుందని అయితే టీడీపీ నాయకులు తమ ఇంటి నిర్మాణం గురించి గగ్గోలు పెడుతున్నారని అయితే వారు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని టీడీపీ నాయకులకు హితవు పలికారు. బనగానపల్లె నియోజకవర్గ అబ్జర్వర్ అబ్జల్ ఖాన్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల పక్షపాతి అని అందుకే బడుగు, బలహీనవర్గాల ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేటట్లు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కష్టపడితే రాష్ట్రంలోని 175 స్థానాలకు 175స్థానాలు గెలవవచ్చునని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాల కాలమైందని ప్రజా సంకల్ప పాదయాత్రలో భాగంగా ఏవైతే హామీలు ఇచ్చారో ఆ హామీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 98శాతం మేర నెరవేర్చడం జరిగిందని ఆయన చెప్పారు. 2019సంవత్సర ఎన్నికల సమయంలో ఆయన ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు ఒక సైనికుడిలా పనిచేయడంతో నన్ను ఈ రోజు ఎమ్మెల్యేగా నిలబెట్టడం జరిగిందని ఎమ్మెల్యేగా ఈ రోజు నేను ఉన్నాను అంటే ప్రతి కార్యకర్త చలువేనని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఏ పార్టీకి కార్యకర్తలు ఉంటారో ఆ పార్టీ అధికారంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కేవలం టీడీపీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవని అయితే ఈ రోజు అన్ని పార్టీల నాయకులకు, కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన చెప్పారు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలు ఎప్పుడు నా గుండెల్లో ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న పార్టీ బలోపేతం కోసం సచివాలయానికి ముగ్గురు గృహసారథుల నియామకం చేపట్టడం జరిగిందని గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అయితే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంకా ఎంత మందికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అలాగే పనితీరు, అమలు ఏవిధంగా ఉందో తెలుసుకోవడానికి ప్రతి సచివాలయానికి ముగ్గురు గృహరథసారథులను నియమించడం జరిగిందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి రావడంతో సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా, జెడ్పీటీసీలుగా కార్యకర్తలు, నాయకులు ఎన్నిక కావడం జరిగిందని కాబట్టి పార్టీ అధికారంలో ఉంటేనే నాయకులు, కార్యకర్తలు బాగుంటారని ఆయన అన్నారు. ఇక ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా అవకాశం కల్పించాలని ప్రజల వద్దకు వెళ్లాలని గృహసారథులకు పిలుపునిచ్చారు. ఇన్ని సంక్షేమ పథకాలు అందుతున్నప్పటికి తెలుగుదేశం నాయకులు బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాల పేరుతో గ్రామాల్లోకి వెలుతుండడం హాస్యస్పదమన్నారు. టీడీపీకి దరిద్రం పట్టి ఇదేం ఖర్మరా బాబు అంటూ టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వెలుతున్నారని ఆయన తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతిఒక్క టీడీపీ నాయలకు, కార్యకర్తలకు అందుతున్నాయని ఈ విషయాన్ని వారు తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ కార్యదర్శి గుండం శేషిరెడ్డి, బనగానపల్లె మండల పార్టీ కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, బనగానపల్లె మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు పసుపల జనార్ధన్‌రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు నూకల వెంకట సుబ్బయ్య, కోడూరు రామచంద్రారెడ్డి, పసుపల శేఖర్, మైనార్టీ నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, పిఆర్ వెంకటేశ్వరరెడ్డి, నందవరం తులసిరెడ్డి, ఎవరెస్ట్ బాబు, తమ్మడపల్లె వెంకట్రామిరెడ్డి, గుండా రవికుమార్, ఎస్ఎస్ఎం సుబ్రహ్మణ్యం, గుండా బాలాజీ, వితలాపురం వీరారెడ్డి, కైప ప్రతాప్‌రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, మీరాపురం వై. మనోహర్‌రెడ్డి, సైకిల్‌షాపు మహబూబ్ వలి, జి.టి. వెంకట్రామిరెడ్డి, సాధుల శివశంకర్‌రెడ్డి, ఈసారి ఎల్లయ్య, పసుపల సర్పంచ్ మోహన్, ఈశ్వర్ నాయక్, సాధనగిరి నాగార్జునరెడ్డి, బెడదల శివశంకర్‌రెడ్డి, మూల చిన్న స్వామి, కాపులపల్లె కొండారెడ్డి, బనగానపల్లె ఎంపిటిసి వెంకటసుబ్బయ్య, కుమ్మరి సురేష్, మండల కోఆప్షన్‌మెంబర్ అనిల్, టంగుటూరు హనుమంతరెడ్డి, కిషోర్, బాబు, భానుముక్కల సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, వెంకటాపురం శ్రీనివాసరెడ్డి, కాపులపల్లె వెంకటేశ్వర్లు, నందివర్గం మెటికెల నారాయణ, లింగాల పెద్దశివారెడ్డి, మిట్టపల్లె కాటసాని రామకృష్ణారెడ్డి, కొత్తపేట సర్పంచ్ గోరంట్ల వెంకటరమణ, జిల్లెల్ల శివరామిరెడ్డి, బండికారి వెంకటయ్య, రామకృష్ణాపురం రవి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, చెన్నపురెడ్డి, అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన కొరకు ఢిల్లీకి వికలాంగుడి ట్రై సైకిల్ యాత్ర




**బనగానపల్లెరూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా మరియు విశాఖపట్నం రైల్వేజోన్ కొరకు ఏపీలోని 13 జిల్లాల్లో పర్యటించిన అనంతరం ట్రై సైకిల్ యాత్ర ద్వారా ఢిల్లీకి చేరుకోనున్నట్లు వికలాంగుడు నేయల ప్రసాద్ తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలంలోని బోరాగం గ్రామానికి చెందిన నేయల ప్రసాద్ యాత్రలో భాగంగా మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి నేయల ప్రసాద్‌కు సంఘీభావం తెలిపి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో భాగంగా నేయల ప్రసాద్ మాట్లాడుతూ ఇచ్చాపురం నుండి అనంతపురం వరకు ట్రై సైకిల్ పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా మరియు విశాఖపట్నం రైల్వేజోన్ సాధన కొరకు 13 జిల్లాల గుండా ఢిల్లీకి వరకు ప్రయాణిస్తానని తెలియజేశారు. నేను ఒక భారతీయ పౌరుడిగా రాష్ట్ర ప్రజలందరి కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా నాకు ప్రతి జిల్లా నుండి ప్రతి మండలం నుండి ప్రతి గ్రామం నుండి అక్కడున్న అధికారులు మరియు నాయకులు ప్రజలు పూర్తిగా సహకారం అందిస్తున్నారని ప్రసాద్ తెలియజేశారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విశాఖపట్నానికి రైల్వేజోన్ సాధించడం కోసం కష్టపడుతున్నాని తెలిపారు. కావునా త్వరలోనే ఈ రెండు అంశాలు సాధించేలా మీ ఆశీర్వదం ఉండాలని ఆయన కోరారు. అలాగే 13జిల్లాల్లో ట్రై సైకిల్ యాత్ర అనంతరం ఢిల్లీకి చేరుకుని ఆరు రోజులపాటు నిరాహార దీక్ష చేపడతానని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కతా వెంకటసుబ్బారెడ్డి, జగదీశ్వరరెడ్డి, వడ్డె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుమిత్ర గ్రూపుకు ట్రాక్టర్ అందించిన ఎమ్మెల్యే


ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోని రూరల్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామంలో రైతుభరోసా కేంద్రం నందు జోడు బసవేశ్వర రైతుమిత్ర గ్రూపుకు వైఎస్సార్ యంత్రసేవ కింద ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి గ్రూపు సభ్యులకు ట్రాక్టర్, యంత్ర పరికరాలు ఇవ్వడం జరిగింది. ఈ పథకం నందు యూనిట్ క్యాస్ట్ రూ.15లక్షలు కాగా రైతు వాటా 10శాతం రూ.1లక్ష50వేలు, బ్యాంక్ లోన్ 50శాతం రూ.75వేలు, సబ్సీడీ 40శాతం రూ.6లక్షలు గ్రూపు సభ్యులకు అందచేయడం జరిగిందని ఎమ్మెల్యే సాయి తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని రైతులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుసూదన్, మండల సలహా మండలి చైర్మన్ గురునాథరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం గిరీష్, మండల వ్యవసాయ అధికారి పాపిరెడ్డి, గ్రూపు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## అర్హులై ఉండి మిగిలిపోయిన వారికి లబ్ది

**27,395 మంది లబ్దిదారులకు రూ.52.79 కోట్లు జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం : జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు**



**కర్నూలు, డిసెంబరు, 27, ప్రభాతవార్త :** జిల్లాలో వివిధ పథకాల కింద అర్హులై ఉండి, మిగిలిపోయిన 27,395 మంది లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.52.79 కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేసిందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు తెలిపారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన లబ్ధిదారులు కంగారు పడాల్సిన అవసరం లేకుండా వారికి మరో అవకాశం కల్పిస్తూ, సంక్షేమ పథకం అందించిన నెల లోపు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే, వాటిని పరిశీలించి అర్హులైన వారికి, డిసెంబర్ నుండి మే వరకు అమలైన సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిని జూన్ నెల ముగిసిన వెంటనే, జూన్ నుండి నవంబర్ వరకు అమలైన సంక్షేమ పథకాలను సంబంధించిన లబ్ధిని డిసెంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 2,79,065 మంది లబ్ధిదారులకు రూ.590.91 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి వారి ఖాతాల్లోకి జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్, అధికారులు, లబ్ధిదారులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలనే ఆశయంతో అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి మరో అవకాశం కల్పించి ఏటా రెండు సార్లు ప్రభుత్వం లబ్ధి అందజేస్తుందని తెలిపారు. ఎటువంటి సాంకేతిక కారణాల వల్ల రాని వారు ఒక నెలలో మళ్లీ దరఖాస్తు ఇచ్చినట్లయితే వాటిని పరిశీలించి, వారికి సదరు పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో నూతనంగా 3,251 రేషన్ కార్డులు, 6,987 ఆరోగ్యశ్రీ కార్డులు, 4,920 ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతన పెన్షన్లు పత్రాలు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ శ్రీధర్, డిఆర్డిఏ పిడి వెంకట సుబ్బయ్య, వ్యవసాయ శాఖ జెడి వరలక్ష్మి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, బిసి కార్పొరేషన్ ఈడీ నాగేశ్వర రావు, చేనేత వస్త్ర జౌళి శాఖ ఏడి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహనుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**నగానపల్లె, డిసెంబర్27, ప్రభాతవార్త:** బనగాపల్లె పట్టణం నాగులకట్ట వీధిలో రాములవారి ఆలయ ఆవరణంలో 2023సంవత్సర శాలివాహన నూతన క్యాలెండర్‌ను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన తనయుడు కాటసాని ఓబుళరెడ్డిలు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని ఓబుళరెడ్డిలను శాలువ, పూలమాలలతో సత్కరించి నెల్లూరు టర్రాకోట్, నీటి జగ్గును బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ శాలివాహనులు తమ కులవృత్తి అయిన కుమ్మరి కుండలను తయారుచేసుకుని దైవంగా భావించి ఇప్పటికి అదే వృత్తిలో చాలా మంది జీవనం సాగిస్తున్నారని అలాంటి శాలివాహన సంఘానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గం శాలివాహన సంఘం అధ్యక్షుడు, బనగానపల్లె పట్టణ 6వ వార్డుమెంబర్ కుమ్మరి సురేష్, అవుకు మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు రఘురాముడు, కొలిమిగుండ్ల మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు నాగభూషణం, కోవెలకుంట్ల మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు జ్యోతీశ్వరుడు, శివరామ్, నాగరాజు, వెంకటసుబ్బయ్య, పాతపాడు మహేష్, సోమన్న, హరి, వెంకటరాముడు, రామసుబ్బయ్య, తిమ్మరాజు, తిరుపాలు, శివరామకిట్టు, బెజ్జన్న, శివయ్య, మహేశ్వరయ్య, శివుడు, శ్రీనివాసులు, శ్రీరాములు, రాజేశ్వరి, కె. లక్ష్మీదేవి, శ్రీలక్ష్మీదేవి శాలివాహన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైతులను బెదిరించి భూములను కొట్టేసేందుకు కుట్రను చేధిస్తాం : సిపిఐ




**నంద్యాల, డిసెంబరు 27, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాల చుట్టుపక్కల రైతుల భూములను కొట్టేసేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకుంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్‌లు పేర్కొన్నారు. నంద్యాల మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలైన చాబోలు, రైతునగరం వంటి గ్రామాల్లో రైతులకు ఏమాత్రం ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా భూములను పారిశ్రామిక భూములుగా మార్చేందుకు అధికారుల ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏమాత్రం ముందస్తు సమాచారం ఇవ్వకుండా పేపర్ ప్రకటన ఇచ్చామని చెప్పి రైతులను బెదిరించి వారి భూములను కారుచౌకగా దోచుకునేందుకు చేస్తున్న కుట్రను వ్యతిరేకిస్తున్నామన్నారు. జిల్లా రాజకీయాల్లో తమ ఉనికిని చాటుతున్నర బడా భూస్వాములు అక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు చేసే న్యాయపోరాటానికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రాంతాన్ని గజెట్ చేయాలంటే ఆ ప్రాంత ప్రజలను, రైతులను సమీకరించి చర్చలు జరిపిన తరువాతే వారి అనుమతితో పేపర్ ప్రకటన ఇవ్వాలన్నారు. దొడ్డదారిన అక్రమణలుచేపడితే చూస్తు ఉరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్దే మన అజెండా

-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

-ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యం...


కరపత్రాలు అందిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి, డిసెంబర్27, ప్రభాతవార్త :** అభివృద్దే మన అజెండా అని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని గోవర్దనగిరి గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె గ్రామంలోకి చేరుకోగానే గ్రామ ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు పూలు, బాణసంచాతో స్వాగతం పలికారు. ఆమె గ్రామ సర్పంచ్ యల్లరాముడు, వైఎస్ ఎంపిపి రంగడు, వైకాపా నాయకులతో కలిసి గ్రామంలోని గడపగడపకు తిరిగారు. రేషన్‌బియ్యంతో పాటు సంక్షేమ ఫలాలు అందుతున్నాయా అని ప్రజలను ఆమె అడిగి తెలుసుకున్నారు. గతంలో పెన్షన్ కోసం తిండీ తిప్పలు లేకుండా ఒకటికి రెండు రోజులు పడిగాపులు పడేవారమని, వేలిముద్రలు పడడం లేదంటూ అధికారులు తిప్పుకునేవారని నేడు ఈ ప్రభుత్వంలో ప్రతి నెల 1వ తేది తెల్లవారక ముందే ఇంటి వద్దకు వచ్చి ఫించన్ డబ్బులను జగనన్న అందిస్తున్నారని వృద్దులు ఎమ్మెల్యే శ్రీదేవితో ఆనందం పంచుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చల్లగా ఉండాలని వృద్దులు దీవించారు. మనకు రాజన్న రాజ్యం మళ్లి రావాలంటే మనమంతా జగనన్నకు మద్దతు పలకాలని ఎమ్మెల్యే శ్రీదేవి వారితో అన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, జడ్పీటిసి దాదిపోగుసుంకన్న, గోవర్ధనగిరి గ్రామసర్పంచ్ యల్లరాముడు, వైఎస్ ఎంపిపి రంగడు, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, వెంకటనాయుడు, గుంటుపల్లి మహేంద్రరెడ్డి, వైకాపా నాయకులు రంగారెడ్డి, జయరాముడు, రంగన్న, గుడిపాటి గోపాల్, మాజీ ఎంపిటిసి గోపాల్, కేశవ, శేఖర్, గోరంట్ల, చెర్లకొత్తూరు సీతారామయ్య, శేఖర్‌చౌదరి, సంజీవరెడ్డి, ఏఓ అక్బర్‌బాష, పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి, ఆర్‌డబ్ల్యూయస్ ఏఇ మునెయ్య, ఏపిఓ రాజునాయక్, విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్, వైకాపా అల్లుగుండు శ్రీరాంరెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటనాయుడు, జి. యస్. ఆరిఫ్, సచివాలయం కార్యదర్శులు రాజేశ్వరరావు, నరేష్, విఆర్వో ఉమ్మన్న, వైకెపి సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏపిలో దళిత, గిరిజనులకు చీకటి రోజులు ప్రారంభమయ్యాయి

దళిత కాలనీలో పర్యటిస్తున్న కేంద్ర మాజీ మంత్రి



**నందికొట్కూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులకు, గిరిజనులకు చీకటి రోజులు ప్రారంభమయ్యాయని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. మంగళవారం భారత -జోడో యాత్ర -ఇంటింటికి కాంగ్రెస్ యాత్ర కార్యక్రమంలో భాగంగా ఆయన పట్టణంలోని దళిత కాలనీలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు అశోకరత్నం తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 17వేల ఎకరాలు ఇందిరాగాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన భూములను వైకాపా ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటున్నదని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోషుట్లఉ భర్తీ చేయడంలేదని, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దళితులకు లోన్లు పూర్తిగా ఆపేశారని, ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రిజర్వేషన్లు కల్పించడం లేదన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన స్కాలర్‌షిప్పులను రాష్ట్ర ప్రభుత్వం ఆపేసిందని, భారత రాజ్యాంగం ఆర్టికల్ 15,46,341,342 ద్వారా ఎస్సీ ఎస్టీలకు మంచి అవకాశాలు కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం శాశ్వతంగా నిలిపి వేసిందని, అప్పులు చేసి ఇండ్లు కట్టుకున్న పేద ప్రజలు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. గ్రామ సర్పంచులు, సర్పంచుల అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బలహీనపరిచిందని, గాంధీజి కలలుగన్న గ్రామ స్వరాజ్య వ్యవస్థను వైకాపా ప్రభుత్వం నాశనం చేసిందని ఆయన విమర్శించారు. అంతకు ముందు ఆయన పారుమంచాల గ్రామానికి వెళ్ళి తిరుమల తిరుతి దేవస్థానం ఈఓ ధర్మారెడ్డి ఇంటికి వెళ్ళి ఇటీవలె మృతిచెందిన ఆయన కుమారునికి నివాళీలు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## 'ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతే మాదిగల అంతిమ లక్ష్యం'


సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎమ్మార్పీస్ నాయకులు

**కొలిమిగుండ్ల, డిసెంబరు 27, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత సాధించడమే మాదిగ జాతి అంతిమ లక్ష్యమని మహజన సోషలిస్ట్ పార్టీ మండల ఇంచార్జి గోపాల్‌గారి దస్తగిరి, సీనియర్ నాయకులు చిన్నముని, కడియాల జయరాముడు, శివనారాయణ, వాడాల ప్రభాకర్ తదితరులు పెర్కొన్నారు. కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో ఎమ్మార్పీస్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించిన వారు గ్రామ ఎమ్మార్పీస్ నూతన కమిటి మహసన సోషలిస్ట్ పార్టీ నూతన గ్రామ కమిటీలను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంఎస్‌పి నూతన కమిటీ అధ్యక్షులుగా బాలదస్తగిరి, గౌరవాధ్యక్షులుగా రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా పెద్దబాబు, సెక్రటరీగా బాలరంగప్ప, కోశాధికారిగా శ్రీరాములు, రామాంజులు, రామాంజి తదితరులను ఎన్నుకున్నారు. మరోవైపు ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు తోళ్ల నాగాంజినేయ అధ్యక్షతన ఎమ్మార్పీస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మల రాంబాబు, గౌరవాధ్యక్షులుగా మెట్టుపల్లి లక్ష్మన్న, ఉపాధ్యక్షులుగా దాసరి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శిగా పెద్దబాబు, శ్రీనివాసులు, ప్రసాదు, రంగప్ప, పుల్లయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండ్ల వెంకటక్రిష్ణయ్య, రామాంజనేయ, తుమ్మలపెంట పెద్దనారాయణ, తాడిపత్రి పెద్దరాజు, రామ్మోహన్, భాషా, రమేష్, రామచంద్రుడు, అంకిరెడ్డిపల్లె నాగరాజు, శీను, బాలు వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజధాని ఏరాష్ట్రానికైనా అక్షయపాత్రలాంటిది

- జగన్ దానిని మూడు ముక్కలు చేయడానికి పూనుకున్నారు


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ఏరాష్ట్రానికైనా రాజధాని అనేది ఒక అక్షయపాత్రలాంటిందని దాని ద్వారా సంపదను సృష్టించవచ్చు, అవకాశాలు కల్పించవచ్చు, రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించుకోవచ్చుని కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి అన్నారు. అయితే రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసి రాష్ట్రాన్ని సమూలంగా నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నారని కర్నూలు టిడిపి పార్టీ లీగల్‌సెల్ నాయకులు కెఇ జగదీష్, దాడిశెట్టి శ్రీనివాసులు, చంద్రశేఖర్, జి నాగమునిలు అరోపించారు. టిడిపి పార్టీ కార్యాలయంలో పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర్‌యాదవ్‌లతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలు తమ తమ రాజధాని ప్రాంతాలైన హైదరాబాద్, బెంగుళూరు వంటి నగరాలను అభివృద్ధి చేసుకొని దాని ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అయితే ఏపీ విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణం చేయడానికి శ్రీకారం చుట్టి రాష్ట్రానికి ఆదాయం చేకూర్చే విధంగా ప్రణాళికలు రూపొందించారు. అయితే దురదృష్టశాత్తు రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దానిని పూర్తిగా విస్మరించి మూడు రాజధానులని ప్రాంతాల మధ్యచిచ్చుపెట్టి పబ్బంగడుపుకుంటున్నారని విమర్శించారు. కర్నూలు న్యాయరాజధాని అంటూ బూటకపు ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. కర్నూలు జ్యూడిషియల్ అకాడమి ఏర్పాటుచేసేందుకు జిఓను ఇవ్వడం ఆ తరువాత ఆ జిఓకు వ్యతిరేకంగా జూడిషియల్ అకాడమి మంగళగిరి మార్చడం జరిగిందన్నారు. మీ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి కలిసి ప్రధాని ఇంటి ముందు కర్నూలుకు హైకోర్టు మార్చాలని దీక్ష చేయమనండి మేం గానీ, చంద్రబాబు కానీ కర్నూలుకు హైకోర్టుకు వ్యతిరేకం కాదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేంద్రకుమార్, సోమిశెట్టిన నవీన్, పోతురాజు రవికుమార్, పి హనుమంతరావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పలు విభాగాల తనిఖీల....




**కర్నూలు, క్రైమ్, డిసెంబర్, 27, ప్రభాతవార్త :-** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు విభాగాలైన ఓల్డ్ గైనిక్ బ్లడ్ బ్యాంక్ టిబిసిడి వార్డ్ మరియు ఆక్సిజన్ ప్లాంట్‌లలో తనిఖీలు నిర్వహించినట్లు సూపరెంటెంట్ నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి లోని పలు విభాగాలలో ఉన్న మరమ్మత్తులను పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రిలోని లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్‌ను పరిశీలించారు. అనంతరం ఆక్సిజన్ నిలువలు మరియు సామర్థ్యాన్ని గురించి అక్కడ సిబ్బంది నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. కోవిడ్ ఫోర్త్ వే ను ఎదుర్కోవడానికి ఆసుపత్రి సిబ్బంది సిద్దంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కోవిడ్ మహమ్మారిని తరిమి కొట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆసుపత్రి సిబ్బందికి తెలియజేశారు. ఆసుపత్రిలోని ఇప్పుటి వరకు ఎలాంటి కోవిడ్ కేసు నమోదు కాలేదు ప్రతి ఒక్కరూ మాస్క్ శానిటైజర్ భౌతిక దూరంను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ వెంకటేశ్వరరావు డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా. హేమానలిని హాస్పిటల్ అడ్మినిస్టేటర్ డా. కిరణ్ కుమార్ పల్మనాలజీ విభాగధిపతి డా. వెంకట్రావ్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## 15వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

- ఏకగ్రీవమే మా శపమా..వార్డు ప్రజలు..

**పత్తికొండ, డిసెంబరు 27, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని స్థానిక పాతపేట 15వ వార్డు శ్రీరాముల పేట నందు ఎస్‌సి సెల్ జిల్లా కన్వీనర్ ఉచ్చీరప్ప ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి ఇదేం ఖర్మ అప్లికేషన్లు ఫిలప్ చేస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపేట 15వ వార్డు శ్రీరాముల పేట సర్పంచ్ ఎలక్షన్ నందు ఈ వార్డు ఏకగ్రీవమైందని ఏకగ్రీవమైనప్పటి నుండి ఇంతవరకు ఏ వీధిలోకి తిరిగి చూడకపోవడం దారుణమన్నారు. శ్రీరామ పేట వాసులు అనేక సమస్యలతో కార్యాలయం చుట్టూ తిరుగుతూ వార్డు నందు వీధిలైట్లు, కొళాయిలు, సిసి రోడ్లకు నోచుకోకపోవడమే ఏకగ్రీవమే మా శాపమా అని శ్రీరామ పేట వాసులు వాపోతున్నారన్నారు. ప్రజలు అనేక సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సింగం శీను, కోఆప్షన్ మెంబర్ మీరా హుస్సేన్, దళిత సమైక్య మండల కన్వీనర్ రంగన్న, చింతకాయల గిరి, రంగన్న, జీడి మధు పాల్గొన్నారు.



# విద్యారంగములో విప్లవాత్మక మార్పులు జగన్‌కే సాధ్యము



ట్యాబులు అందిస్తున్న యంయల్ఎ కాటసాని

**కోవెలకుంట్ల,డిశంబరు 27,ప్రభాతవార్త :** మన రాష్ట్రంలో విద్యారంగములో రూతన వరవడిని సృష్టించి విద్యారంగములోనే విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనగ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని యంయల్ఎ కాటసాని.రామిరెడ్డి అన్నారు. మంగలవారము మండల కేంద్రమైన సంజామలోని స్త్రీశక్తి భవనము నుండు 8వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబులను పంపినీ చేశారు ఈసందర్బముగా యంయల్ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగము అన్ని విదాల మార్పులు చేస్తు కోట్లు ఖర్చు చేసి విద్యా రంగములోనే విప్లవాత్మక మార్పులు తెచ్చారని చెప్పారు.నాడు నేడు అనే ప్రోగ్రాంలో ప్రభుత్వం పాఠవాలను కార్పరేట్ పాఠశాలలకు దీటు మార్చిన ఘనత మా ప్రభుత ఒదే అన్నారు.ప్రస్తుతము ఏ పాఠశాలను చూసిన ఇది ప్రభుత్వం పాఠశాలేనా అనే విదముగా ఉన్నాయని చెప్పారు మన విద్యా రంగములో మొదటి సారిగా ఇంగ్లీసును ప్రవేషపెట్టిన ఘనత కూడా జగన్‌దే అన్నారు. 8వ తరగతి నుండి కంప్యుటరు రంగము ముందుండాలనే లక్ష్యంతో అందరికి కోట్లు ఖర్చు చేసి ట్యాబులను అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో గుండం సూర్యప్రకాశ్‌రెడ్డి, మండల ఉపాద్యాక్షులు చిన్నబాబు, పెండేకంటి కిరణ్‌కుమారు,తహశీలుదారు మల్లికార్జునరావు, యంపిడిఓ విజయకుమారురెడ్డి, యంఈఓ సక్రునాయక్,హెచ్‌యంలు నాగరాజు, శ్రీలేఖ, ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడిపై ఎంఎల్‌ఏ ఆగ్రహం

**మాధవరం(మంత్రాలయం),డిసెంబర్ 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లతీఫ్‌పై ఎంఎల్ఏ వై.బాల నాగిరెడ్డి మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేయడానికి ఎంఎల్ఏ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం(జ గనన్న గోరు ముద్ద) బాగుందా అంటూ విద్యార్థులను అడిగారు.మొదటగా బాగానే ఉందన్న విద్యార్థులు మీరు ఎవరు కూడా భయపడాలి ్స న అవసరం లేదని మీ ఉపాధ్యాయులకు కూడా భయపడకుండా మధ్యాహ్న భోజనం ఎలాగుందో చెప్పాలని విద్యారు ్థలను కోర గా పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగా లేదంటూ సమా ధానం ఇచ్చారు.ప్రధానోపాధ్యాయుడుగా మీరు ఏమి చేస్తున్నా రంటూ హెచ్‌ఎం లతీఫ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా విద్యార్థులనుండి ఇదే రకమైన ఫిర్యాదు వచ్చినట్లు చెప్పారు.మరోసారి ఇటువంటి సంఘటన పునరావృతమైతే సహించేది లేదంటూ సెలవిచ్చారు.అనంతరం మిమ్ములను ఎవరైనా బెదిరిస్తే నాకు ఫోన్ చేయవచ్చని విద్యార్థులకు తన ఫోన్ నంబర్‌ను ఇచ్చారు.

# ప్రతి విధ్యార్థి ప్రపంచ స్థాయిలో పోటీపడాలి

## - డిజిటల్ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం

## - ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి



విధ్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఏ

**మాధవరం(మంత్రాలయం),డిసెంబర్ 27,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే ప్రతి నిరుపేద విద్యార్థి ప్రపంచ స్థాయిలో పోటీ పడాలని ఎం ఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లతో విద్యార్థులు ఇంటిలో కూడా బాగా చదువుకొని ఉన్నతంగా రాణించాలని ఆకాక్షించారు. అంతకుముందు ఎంఎల్ఏకు పాఠశాల విద్యార్థులు,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.మహాత్మాగాంధీ,సరస్వతి చిత్రపటాలకు పూలమాల వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,జడ్‌పిటిసి గోవిందమ్మ,మాజీ జడ్‌పిటిసి రాజశేఖర్‌రెడ్డి,వైసిపి యువజన నాయకులు రామకృష్ణారెడ్డి,సర్పంచ్ కలశం ఇందిరమ్మ,ఎంపిటిసి ఈరన్న,మైత్రి జగన్నాథ్,శ్రీనివాసులు,ఎంఈఓ మొయినుద్దీన్,సిఐ భాస్కర్,ఎస్ఐలు కిరణ్,వేణుగోపాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మెడకు ఉరితాళ్లుగా మారనున్న విద్యుత్ మీటర్లు



రేపల్లెలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నాయకులు

**బేతంచెర్ల,డిసెంబర్27,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేటప్పుడు రైతులకు ఉచిత కరెంట్ 24గంటలు అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ముఖమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ బోర్లకు బిగిస్తున్న విద్యుత్ మీటర్లు రైతులకు భవిష్యత్తులో ఉరితాళ్లుగా మారనున్నాయని డోన్ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రేపల్లె,వీరాయిపల్లె గ్రామాల్లో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మన్నె సుబ్బారెడ్డి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలులేక సాగుచేసిన పొలాల్లోనే చేతికొచ్చిన పంటను వదిలేసుకునే దయనీయ పరిస్థితి ఎదురైందన్నారు.దీనికి తోడు కేంద్ర ప్రభుత్వానికి తలవంచి వ్యవసాయ బోర్లకు విద్యుత్ మీటర్లను బిగించడం రైతులను నట్టేట ముంచడమేనని ఆయన అన్నారు.ప్రతి విషయంలోను ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పి ఇబ్బందులకు గురిచేయడమే పనిగా పెట్టుకుందని ఆయన ఆరోపించారు.వచ్చే సాధారణ ఎన్నికల్లో ఈ ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పి ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోరుకునే టీడీపీకి పట్టం కట్టాలని ఆయన కోరారు.ఆయనతోపాటు టీడీపీ నాయకులు జాకీరుల్లాబేగ్,మేకల నాగరాజు,తిరుమలేష్ చౌదరి,నియోజకవర్గ టీడీపీ సలహాదారు కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్,సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్,ఉన్నం సుధాకర్‌లు,నంద్యాల పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబెన్,పెండేకల్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,ఈరన్న, సాలన్న, యల్లస్వామి,అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన జూపాడుబంగ్లా టిడిపి నాయకులు



నారాలోకేష్‌కు శాలువ కప్పి సన్మానిస్తున్న గిరీశ్వరరెడి

**జూపాడుబంగ్లా, డిసెంబర్ 27. ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ నంద్యాల పార్లమెంటరీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు టిడిపి ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డిల ఆదేశాల మేరకు జూపాడుబంగ్లా మండల తెలుగు దేశం పార్టీ నాయకులు మంగళవారం అమరావతిలో తెలుగు దేశం జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా 2024 లో జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని నారాలోకేష్ పిలుపునిచ్చారు. నందికొట్కూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిని స్థానిక నాయకులు సహాకరంతో త్వరలో ప్రకటిస్తామన్నారు. నారాను కలిసిన వారిలో గిరీశ్వర రెడ్డి,రమణారెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, కె. రవికుమార్ యాదవ్,శేఖర్‌గౌడు, రాఘవేంద్ర, నాగేశ్వరరావు , వద్దే మధు, వద్దే నాగేశ్వరావు,షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశ్యంతోనే...



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిటౌన్, డిశంబర్27, ప్రభాతవార్త ;** పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బైజూస్ యాప్‌తో కూడిన ట్యాబ్‌లను అందజేస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్, ఎస్ఎంహెచ్ఎస ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఆ పాఠశాల హెచ్ఎంలు మల్లికార్జున, అలీంసిద్ధిఖీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ డా.మధుసూదన్, తహసీల్దార్ వెంకటలక్ష్మి, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, డిప్యూటీ ఈఓ సుకుమార్, ఎంఈఓ శివరాములు పాల్గొని వారి చేతులమీదుగా విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యంపై ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి కూడా విద్యాభివృద్ధికి ఖర్చుతో కూడిన ఇలాంటి ట్యాబ్‌లను అందజేయలేదన్నారు. భవిష్యత్‌లో విద్య ముఖ్యమని ఆలోచించి విద్యావంతుడైన సీఎం జగన్ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు భారం కాకూడదని అమ్మ ఒడి, విద్యాదీవెనకానుక, గోరుముద్ద, నాడు-నేడు కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా ప్రతి పేదవాడి బిడ్డ ఉన్నత చదువులు చదవాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నాడన్నారు. అమ్మ ఒడి తదితరలాంటి ఇవ్వడం వల్ల బడిఈడు పిల్లలు బడికి వెళ్తున్నారన్నారు. గతంలో పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు లేవని, గత ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా పాఠశాలలు మాత్రం అలాగే ఉండిపోయాయని, ప్రస్తుతం జగన్ ప్రభుత్వంతో అన్ని సౌకర్యాలతో కూడిన కార్పొరేట్ స్థాయిలో బడులు రూపురేఖలు మారాయన్నారు. పేద ధనిక చదువులు ఉండకూదన్న ఉద్దేశ్యంతో ఆదోని నియోజకవర్గంలో 42 ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులు 3433 మందికి ట్యాబ్‌లను అందజేశారన్నారు. ప్రతి విద్యార్థి పాఠాల్లో అనుమానాలు గానీ, అర్థం గాకపోయినా బైజూస్ యాప్ ద్వారా ఇచ్చిన ట్యాబ్‌ల ద్వారా అర్థం చేసుకుని బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు జగన్ మామయ్యకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బీసీ వాల్మీకి కార్పొరేషనన్‌చైర్మన్ డా.మధుసూదన్, ఆదోని మున్సిపల్ చైర్మన్ బోయ శాంతమ్మ, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ తిమ్మప్ప, ఆదోని మండల పరిషత్ అధ్యక్షురాలు బదాయి దానమ్మ, జిల్లా పరిషత్ సభ్యురాలు అరుణ, ఎంపీడీఓ గీతావాణి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంఈఓ శివరాములు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 29న విద్యా సంస్థలు బంద్



**ఎమ్మిగనూరు క్రైం,డిసెంబర్27 ప్రభాతవార్త:** ఈనెల 29న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బివి.జయనాగేశ్వర రెడ్డి తెలియచేశారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయం నందు విద్యా సంస్థల బంద్‌కు సంబంధించి కరపత్రాలను టిఎన్ఎస్ఎఫ్ కమిటీ అధ ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యారంగం కుదేలైందని విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవతున్నారన్నారు. అర్థం లేని కారణాలతో విద్యార్థులకు విద్యా దీవెన విద్య వసతి, అమ్మఒడి పథకంలో కోతలు విధిస్తున్నారని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విద్యా విధానాల వల్ల ఎంతో మంది పేద విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యల్ని పరిష్కరించి, అదేవిధంగా వసతి గృహలు మెరుగుపరచాలన్నారు. నాణ్యమైన విద్యను అందించాలని కోరుతూ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ బంద్‌కు అన్ని విద్యా సంస్థల యాజమాన్యం సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మాదిగ నాగరాజు, పట్టణ అధ్యక్షుడు రంజిత్, నందవరం మండల అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, గోనెగండ్ల మండల అధ్యక్షుడు రమేష్ నాయుడు, నరేంద్ర గౌడ్, రాంపురం రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన మన్సూర్‌అహ్మద్



నారా లోకేష్‌తో టీడీపీ యువ నాయకుడు మన్సూరఅహ్మద్

**ఆదోనిటౌన్, డిశంబర్27, ప్రభాతవార్త ;** స్థానిక ఆదోని టీడీపీ పార్టీ మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఫకృద్దీన్ కుమారుడు, టీడీపీ యువ నాయకుడు మన్సూరఅహ్మద్ మంగళవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో నారా లోకేష్‌ని స్వగృహంలో కలిశరు. ఈ సందర్భంగామన్సర్ అహ్మద్ మాట్లాడుతూ ఆదోనిలోని టీడీపీ పార్టీ జెండా ఎగరేస్తామని, అలాగే టీడీపీ నాయకుల ఇబ్బందుల గురించి, స్థానిక నాయకుల గురించి లోకేష్‌కు వివరించడం జరిగిందన్నారు. అలాగే ఆదోనిలో టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే దూదేకుల సమస్యల గురించి వారు పడే ఇబ్బందులు గురించి అందరూ కూడా టీడీపీకి అండగా ఉంటారన్నారు. ప్రజలు వైసీపీ ప్రభుత్వం పట్ల అసంతృప్తిగా ఉన్నారని, టీడీపీ చేపట్టిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలియజేశారు.

# గ్రామంలో ప్లెక్సీ వివాదం

## - రాళ్లు, కరల్రతో దాడి - ముగ్గురికి తీవ్ర గాయాలు

## - పోలీసుకు మూగ గాయాలు - కారు అద్దాలు ధ్వంసం



ధ్వంసమైన కారు అద్దాలు



దాడిలో గాయపడిన అంజి



ఫ్లెక్సీ స్ల వివాదం ఇరువర్గాలు ఘర్షణ

**జూపాడుబంగ్లా, డిసెంబర్ 27. ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని 80 బన్నూరు గ్రామంలో ప్లెక్సీ వివాదం చెలరేగింది. గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి.క్రిస్మస్ పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన అంజి అనే యువకుడు బైరెడ్డి సిద్దార్థ రెడ్డి, స్థానిక నాయకుడు ఎల్లారెడ్డి పేర్లతో ప్లెక్సీని ఆర్అండ్‌బి అధికారులు ఏర్పాటు చేసిన బోర్డుకు కట్టారు. అదే సమయంలో జగన్ అనే యువకుడు వాటర్ ట్యాంకుకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఫోటోతో మరోక ప్లెక్సీని ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీల వద్ద గ్రామ నాయకుడు ఎలారెడ్డి పేరు ప్రస్థావనకు రావడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో జగన్ వర్గీయులు కెజి రోడ్డు బోర్డుకు ఏర్పాటు చేసిన ప్లెక్సీని చింపివేశారు. ప్లెక్సీని చింపిన మిద్దె తిరుపాలు ఇంటిపై అంజి వర్గీయులు దాడి చేసేందుకు ప్రయత్నిచడంతో చుట్టు ప్రక్కన వున్న వాళ్లు వారికి నచ్చ జెప్పి పంపారు. జగన్ వర్గీయులు శాంతించక రాత్రి 10 గంటలకు సూమారు 30 మంది అంజి ఇంటిపైకి రాళ్ళు, కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో అంజి, పవన్, ఏసన్న, లింగమ్మలకు తీవ్రగాయాలైయాయి. అయితే ఆ సమయంలో పోలీసులు అక్కడే వుండడంతో ఇర్గువారి దాడిని నివారించేందుకు వెళ్లారు. ఈ తోపులాటలో కానిస్టేబుల్ ఓబులయ్యకు పెద్ద రాయి తగలడంతో మోచేయికి తీవ్ర మూగ గాయమైంది. ఈ దాడిలో పోలీసును తోస్తునట్లు రాత్రి సెల్‌ఫోన్లో చిత్రీకరించిన వీడిలో స్పష్టంగా కన్పిస్తుంది. ఈ దాడిలో అంజి ఇటీవల కోనుగోలు చేసిన బెలోనో కారు అద్దాలు, ఆటో, మోటర్ సైకిల్ కూడా ధ్వంసమైంది. ఈ సంఘటనపై ఎస్ఐ వెంకటసుబ్బయ్యను విలేకర్లు ప్రశ్నించగా ఇరువర్గాలు తమకు ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదని సమాధానం ఇచ్చారు.. ఒక వేళ బాదితులు ఫిర్యాదు ఇస్తే కేసు నమోదు చేస్తామన్నారు.

# నీటి సమస్యను పరిష్కరించకపోతే రోడ్ల దిగ్బంధం



**ఆలూరు,డిసెంబరు 27,ప్రభాతవార్త :** నీటి సమస్యను పరిష్కరించకపోతే రోడ్ల దిగ్బంధం చేస్తామని ఐద్వా మండల కార్యదర్శి శేఖన్‌బీ అన్నారు. మంగళవారం ఆలూరులో స్థానిక ఎల్లార్తి రోడ్డు జడ్‌పిహెచ్ స్కూల్ ఎదురుగా ఉన్న కాలనీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10రోజులు అవుతున్నా ఈ కాలనీకి మరియు ప్రభుత్వ వైద్యశాల వెనుకనున్న కాలనీలో తాగునీరు వదలకపోవడం చూస్తుంటే పంచాయతీ అధికారులు కాలనీవాసుల పట్ల ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలుస్తుందన్నారు. ప్రతిసారి ఇదేవిధంగా జరుగుతుందన్నారు. గతంలో కూడా చాలాసార్లు ఈ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అప్పటికి మాత్రం మేము ఎవ్వరికి నీటిసమస్య రానివ్వమని గొప్పులు చొప్పుకోవడానికి మాత్రమే సర్పంచ్ ముందుంటారు కాని కాలనీకి వచ్చి పరిశీలించింది లేదన్నారు. నియోజకవర్గ కేంద్రంలో మంత్రి ఉండి కూడా ఎందుకింత దౌర్భాగ్య పరిస్థితి తెలియదన్నారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించకపోతే మహిళలందరు ఏకమై రోడ్లు దిగ్బందిస్తామని వారు అధికారులను హెచ్చరించారు.

# టైరు పంక్చర్ కావడంతో బోల్తాపడ్డ కారు

## -ఇద్దరు వ్యక్తులకు గాయాలు



**మంత్రాలయం,డిసెంబర్ 27,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ సమీపంలో మంగళవారంఒ కారు బోల్తాపడ్డ సంఘటనలో ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాల పాలయ్యారు.మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తెలిపిన వివరాల మేరకు అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి చెందిన సుమారు ఐదుమంది కుటుంబ సభ్యులు మంత్రాలయం శ్రీ రాఘవేంద్రసామి దర్శనార్థమై కారులో మంత్రాలయం బయలుదేరారు.అయితే కల్లుదేవకుంట సమీపంలో వస్తుండగా కారు టైరు పంక్చర్ కావడంతో ఒక్కసారిగా కారు రోడ్డు పక్కనున్న గుంతలోని అదుపుతప్పి దూసుకెళ్ళింది.ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న తిలక్,రంజిత్ అనే ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.అదృష్టవశాత్తు ప్రాణాయంతప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.సమాచారం తెలుసుకున్న మంత్రాలయం పోలీసులు గాయపడ్డ వారిని మెరుగైన వైద్యం నిమిత్తం 108 వాహనంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వీధి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

## -పట్టణంలో కుక్కల తరలింపుకు మున్సిపల్ అధికారుల చర్యలు శూన్యం

**నంద్యాల విద్య, డిసెంబరు 27, ప్రభాతవార్తః** పట్టణంలో వీధి కుక్కల ఇష్టారాజ్యంగా తిరుగుతున్నప్పటికి మున్సిపల్ అధికారులుఎ పట్టించుకోకపోవడం విశేషం గతంలో వైయస్ఆర్ నగర్,చాంద్‌బడగా చెందిన పసిపాపలను వీధి కుక్కలు కరువడంతో అప్పటి కప్పుడు అధికారులు తాత్కాలిక చర్యలుచేపట్టారు. తిరిగి మంగళవారం 42వ వార్డులో వీధీ కుక్కలు స్థైర్య విహారం చేస్తుండడంతో ఓ చిన్నారి కాలి పిక్కను పట్టుకొని కరిచింది. దీంతో ఆ శివప్రియకు పది కుట్లు వేశారు. సిపిఐ నాయకులు ప్రసాద్, సోమన్న, శ్రీనవాసు ఆ పాపను పరమార్శించారు. ఈసందర ్బంగా వారుమాట్లాడుతూ మున్సిపల్ అధికారులు ఒకరోజు మాత్రం పట్టి 100 రోజులు పట్టినట్లుగా కాకిలెక ్కలు చూపించి పైసలు దండుకుంటు న్నారని అరోపించారు. వీధి కుక్కలను పట్టుకొనిప్రజల ప్రాణాలు కాపాడాలని వారు కోరారు. హరిజన వాడలో నివాసం ఉంటున్న శంకర్, దేవిల కూతురైన శివప్రియ రోడ్డుపై అడుకుంటుంగా విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలు శివ ప్రియను కరిచాయి. దీంతో వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమారు పదికుట్ల్ను వేశారు. కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న ఉద్దేశ్యంతోనే ట్యాబ్‌ల పంపిణీ



**ఓర్వకల్, డిశంబర్27, ప్రభాతవార్త ;** పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బైజూస్ యాప్‌తో కూడిన ట్యాబ్‌లను అందజేస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కోరారు. మంగళవారం ఓర్వకల్‌లోని మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే చేతులమీదుగా విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యంపై ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి కూడా విద్యాభివృద్ధికి ఖర్చుతో కూడిన ఇలాంటి ట్యాబ్‌లను అందజేయలేదన్నారు. అమ్మ ఒడి తదితరలాంటి ఇవ్వడం వల్ల బడిఈడు పిల్లలు బడికి వెళ్తున్నారన్నారు. గతంలో పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు లేవని, గత ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా పాఠశాలలు మాత్రం అలాగే ఉండిపోయాయని, ప్రస్తుతం జగన్ ప్రభుత్వంతో అన్ని సౌకర్యాలతో కూడిన కార్పొరేట్ స్థాయిలో బడులు రూపురేఖలు మారాయన్నారు. పేద ధనిక చదువులు ఉండకూదన్న ఉద్దేశ్యంతో అందరికీ సమానంగా ట్యాబ్‌లను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ, జెడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, ఎంపీడీఓ శివనాగప్రసాద్, తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ తోట అనూష, మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



విద్యార్థినీలకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి,డిసెంబర్27,ప్రభాతవార్త :** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం ఎంఇఓ ఇందిర అధ్యక్షతన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీదేవి ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులతో కలిసి హాజరయ్యారు.ఎమ్మెల్యేకు గురుకుల పాఠశాల యాజమాన్యం పూలబోకె అందించి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా 8వ తరగతి చదువుతున్న బాలికల గురుకుల పాఠశాల,కెజిబివి,బాలికల ఉన్నతపాఠశాల,జ్యోతిబాపూలే బిసి బాలికల పాఠశాల విద్యార్థినీలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ నాడు-నేడు ద్వార జగనన్న ప్రభుత్వంలో పాఠశాలల అభివృద్ధి చేశామన్నారు.కొత్త మెనూను మధ్యాహ్నభోజనంలో తప్పనిసరిగా అమలు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మగుండం మాజీ ఛైర్మెన్ బొమ్మన సుబ్బారెడ్డి,ప్రస్తుత ఛైర్మెన్ బొమ్మన పెద్దిరెడ్డి,మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన ,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,ఎస్పై చంద్రశేఖర్‌రెడ్డి,జిల్లా వైకాపా నాయకులు ఆగస్టీన్,పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు,ఎంఇఓ ఇందిర,ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్,హెచ్ఎంలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి ప్రయాణం సురక్షితం

## - నంద్యాల నుంచి తిరుపతికి నూతనంగా బస్సులు ఏర్పాటు -ఎంపీ పోచా

**నంద్యాల, డిసెంబరు 27, ప్రభాతవార్తః** ప్రయాణికులకు ఆర్టీసి ఎన్నో సదుపాయాలను, వసతులను కల్పిస్తుందని సురక్షితమైన ప్రయాణానికి ఆర్టీసిలో ప్రయాణం చేయాలని ప్రజలను ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషలు పేర్కొన్నారు. నంద్యాల డిపో నుంచి రెండు కొత్త హైర్ సూపర్‌లగ్జరీ బస్సులను ప్రారంభించారు. నంద్యాల నుంచి తిరుపతి తిరిగే ప్రయాణికులకు ఈ నూతన బస్సులను అంకితం చేశారు. అత్యధిక సదుపాయాలతో ఈ కొత్త హైర్ బస్సులను ఉపయోగంలోకి తెచ్చారని పేర్కొన్నారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా జిల్లా కేంద్రమైన నంద్యాల నుంచి సుదూర ప్రాంతాలకు పయనించేందుకు ఈ సౌకర్యాలు కల్పించారు. జడ్పీటిసి గోకుల్‌రెడ్డి, ఎంపిపి ప్రభాకర్‌శెట్టి, డిపో మేనేజర్ గంగాధర్‌రావు, అసిస్టెంటు మేనేజర్ మద్దిలేటి నాయుడులు బస్సుల్లో ప్రయాణించారు. ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి డ్రైవింగ్ సీటులో కుర్చొని బస్సునుడిపారు. అధునిక వసతులతో కూడిన ఈబస్సులను ప్రయణికులు సది ్వనియోగంచేసుకోవాలని సూచించారు.





బస్సులను ప్రారంభిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్సీ